




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 280 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 13 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :280 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 13 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







## చంద్రబాబుకి ఆరోగ్యం, శక్తి కలగాలి

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న

- మిగతా 2లో



## టాటాలను బెంగాల్‌కు తిరిగి తీసుకొస్తాం

**పెన్ పవర్ డెస్క్:** టాటా లను తిరిగి పశ్చిమబెంగాల్‌కు తీసుకువస్తామని సీఎం సువేందు అధికారి ప్రకటించారు. భూసేకరణపై నిరసనల కారణంగా 2008లో సింగూర్ నుంచి టాటా మోటార్స్ నానో ప్రాజెక్ట్ వైదొలగిన తర్వాత ఆ సంస్థ తిరిగి బెంగాల్‌కు రాలేదన్నారు. దాదాపు 17 ఏళ్ల అనంతరం బెంగాల్ పారిశ్రామిక పునరుద్ధరణలో భాగంగా

- మిగతా 2లో

# సుప్రీం తీర్పు ఎదురుదెబ్బ కాదు

## కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్

- రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై మీనాక్షి నటరాజన్ పిటిషన్ కొట్టివేత
- ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- దేశంలో ప్రజాస్వామ్యానికి ఏం జరుగుతుందో ఈ ఘటనతో వెల్లడైందని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టులో చుక్కెదురైనప్పటికీ, ఇది తనకు ఎదురుదెబ్బ కాదని కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ఏం జరుగుతోందో ఈ ఘటనతో బహిర్గతమైందని ఆమె వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సంస్థలపై గౌరవం ఉందని, అందుకే కోర్టు తీర్పుపై నేరుగా స్పందించనని తెలిపారు.

ఈ పరిణామం తనను షాక్‌కు గురిచేయలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. ఎన్నికల కమిషన్ పనితీరుపై తమకు నమ్మకం లేదని, అయితే తమ న్యాయపరమైన వాదనలో ఎలాంటి బలహీనత లేదని ఆమె పేర్కొన్నారు.మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు వేసిన తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం కొట్టివేసింది. నామినేషన్ తిరస్కరణకు గురైన తర్వాత, ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. దీనిపై ఎన్నికల సంఘంలో పిటిషన్ ద్వారానే పరిష్కారం వెతుక్కోవాలని సూచించింది. 2022లో తెలంగాణలో నమోదైన ఒక క్రిమినల్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో జూన్ 9న రిటర్నింగ్

- మిగతా 2లో



## పాలకులం సేవకులం.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

### రెండేళ్ల పాలనపై సీఎం చంద్రబాబు

- ఏపీలో రెండేళ్లు పూర్తి చేసుకున్న ఎన్డీఏ ప్రభుత్వం
- గత ప్రభుత్వం మిగిల్చిన సవాళ్లను అధిగమించామన్న సీఎం
- అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించడమే లక్ష్యమని వెల్లడి
- ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి శుక్రవారంతో రెండేళ్లు పూర్తయింది.

- మిగతా 2లో



## 'అఖండ' కాంగ్రెస్ దిశగా అడుగులు? ఆ పార్టీలు విలీనం కానున్నాయా?

- కాంగ్రెస్‌లోకి తిరిగి చేరే అంశంపై టీఎంసీ, ఎన్సీపీ-ఎస్పీ చుట్టూ చర్చ
- మమతా, శరద్ పవార్ విలీనానికి సిద్ధమంటూ నానా పటోలే వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతిపక్ష ఐక్యతకు కాంగ్రెస్ నేతల పిలుపు
- సోనియా, రాహుల్‌తో మమతా-అభిషేక్ భేటీల తర్వాత ఊహాగానాలు
- విలీన ప్రతిపాదన వస్తే టీఎంసీ నుంచే రావాలని కాంగ్రెస్ స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:** దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామానికి వేదిక సిద్ధమవుతోందా? ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి విడిపోయి ప్రాంతీయ పార్టీలను స్థాపించిన నేతలు మళ్లీ అదే గూటికి చేరబోతున్నారా? ఈ ప్రశ్నలే ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత సంక్షోభం, ఇటీవల జరిగిన వరుస రాజకీయ భేటీల నేపథ్యంలో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. ఈ అంశంపై ఎన్డీటీవీ తాజాగా ఓ ఆసక్తికర కథనాన్ని ప్రచురించింది.

**విలీన ఊహాగానాలకు బలం**

తృణమూల్ కాంగ్రెస్ తమ పార్టీలో విలీనం కానుందనే ప్రచారాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే ఖండించినప్పటికీ మహారాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత నానా పటోలే చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీశాయి. కాంగ్రెస్ భావజాలానికి దగ్గరగా ఉన్న పార్టీలు మళ్లీ ఒక్కటయ్యే దిశగా ఆలోచిస్తున్నాయని, శరద్ పవార్, మమతా బెనర్జీ కూడా ఆ దిశగా అడుగులు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం

- మిగతా 2లో

## క్రికెట్ ఆడిన మల్లారెడ్డి.. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో పాఠశాలల ప్రారంభోత్సవం

- మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాలలను ప్రారంభించిన మల్లారెడ్డి
- మేడ్చల్ ప్రజలు తనను మూడు సార్లు గెలిపించారన్న మల్లారెడ్డి
- దీనికి కృతజ్ఞతగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పాఠశాలలు ఏర్పాటు చేస్తామని వెల్లడి

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# వదలని ఉక్కపోత

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భిన్న మైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తీవ్రమైన ఎండలతో పాటు వానలు కూడా కురుస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించినప్పటికీ ఇంకా రాష్ట్రమంతటా విస్తరించలేదు. కొంత మందగమనంతో నైరుతి పవనాలు నడుస్తున్నాయి. దీంతో ఉక్కపోత వాతావరణంతో పాటు ఎండ వేడిమి కూడా ఉంటుంది. పగటి పూట గరిష్టంగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అలాగే సాయంత్రానికి పలు చోట్ల చెదురుమదురు వానలు పడుతున్నాయి. మరో వారం పది రోజుల పాటు ఇలాంటి వాతావరణం ఉండవచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

### ఏపీలో గరిష్టంగానే ఉష్ణోగ్రతలు...

ఆంధ్రప్రదేశ్ లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. అయితే అక్కడక్కడా వానలు పడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో చురుగ్గా నైరుతి రుతుపవనాలు కదులుతున్నాయని చెబుతున్నప్పటికీ వానలు అనుకున్న స్థాయిలో పడటం లేదు. కొన్ని జిల్లాల్లో మాత్రమే పడుతుంది. ఈరోజు ఈదురుగాలులతో చెదురుమదురుగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కోమసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశంఉందని చెప్పింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

### తెలంగాణలో రుతుపవనాలు...

తెలంగాణలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించి మూడు రోజులవుతుంది. అయితే అవి నెమ్మదిగా సాగుతున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. గద్వాల్ జిల్లాలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు క్రమంగా విస్తరిస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అయితే దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. నల్లగొండ, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వానలు పడ్డాయి. మరో ఐదు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అప్పుడు ఉత్తర తెలంగాణలోనూ వానలు పడతాయని చెప్పారు. అలాగే ఈసారి ఎలినినో ప్రభావంతో కొంత వర్షపాతం గత ఏడాదితో పోలిస్తే పదిశాతం తక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రానున్న కాలంలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని అంటున్నారు.

# బాదంపప్పు బాగోతాలు ఎపిసోడ్- 17

- ఐదు సార్లు వి.ఆర్‌లోకి వెళ్లిన బాదం పప్పు కథ ఏమిటి?
- ప్రతి వి.ఆర్ వెనుక ఒకే తరహా వివాదాలున్నాయా?
- బాదంపప్పు వెనుక ఉండి కథ నడిపిస్తున్న ఆ 'జీ' ఎవరు?
- బాదం పప్పు బినామీ పండు ఎవరు?
- ఆకివీడు -- తాడేపల్లిగూడెం -- పెంటపాడు లింక్ ఏమిటి?
- సునీల్ మళ్ళీ తాడేపల్లిగూడెం రావడానికి విశ్వ ప్రయత్నాలు
- బాదంపప్పు వెనుక ఉండి వ్యవహారాలు నడిపిస్తున్న 'జీ' ఎవరు?
- రత్నం తెచ్చిన ఫైళ్లలో దాగి ఉన్న వివరాలేమిటి?
- లీగల్ అప్రోచ్ తో నిజాలు ఆగిపోతాయా?
- లంచాలు తీసుకోవాలంటే తాడేపల్లిగూడెం రావాల్సిందేనా..!
- అందుకు ఆ నియోజకవర్గ నాయకుడి అండదండలు ఉన్నాయా...?

**ఒక పోలీసు అధికారి ఐదు సార్లు వి.ఆర్‌లోకి వెళ్లడం ఒక విశేషమైతే, ప్రతిసారీ కీలక పోస్టింగ్‌లతో తిరిగి రావడం ఇప్పుడు శాఖలోనే చర్చనీయాంశంగా మారింది. వి.ఆర్‌లు, బదిలీలు, ప్రభావవంతమైన వ్యక్తుల ఆశీస్సులు, రాజకీయ అండదండల మధ్య నడుస్తున్న కథ వెనుక అసలు నిజాలు ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.**
**సునీల్ ఆకివీడు నుంచి తాడేపల్లిగూడెం, పెంటపాడు వరకు సాగిన పరిణామాలు, రత్నం తెచ్చిన ఫైళ్లు, మళ్లీ తాడేపల్లిగూడెం చేరేందుకు జరుగుతున్న ప్రయత్నాలు, లీగల్ హెచ్చరికలు, స్థానిక రాజకీయ సమీకరణాలు--- ఇవన్నీ ఇప్పుడు 'బాదంపప్పు బాగోతాలు'లో కొత్త కోణాలను వెలుగులోకి తెస్తున్నాయి.**

ఇన్వెస్టిగేషన్ డెస్క్, పెన్ పవర్ తాడేపల్లిగూడెం జూన్ 12: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన ఒక పోలీసు అధికారి వ్యవహారం ఇప్పుడు మరిన్ని ప్రశ్నలకు దారితీస్తోంది. సాధారణంగా ఒకసారి లేదా రెండుసార్లు వి.ఆర్‌లోకి వెళ్లడం పరిపాలనా వ్యవహారాల్లో కనిపించే అంశమే. కానీ ఒకే అధికారి ఐదు సార్లు వి.ఆర్‌లోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతుండగా, ప్రతి సారి కీలక పోస్టింగ్‌లతో తిరిగి రావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. శాఖ వర్గాల్లో వినిపిస్తున్న చర్చల ప్రకారం, ప్రతి వి.ఆర్ వెనుక వేర్వేరు కారణాలు ఉన్నప్పటికీ ఫలితం మాత్రం ఒకటేనని అంటున్నారు. వేకెంట్ రిజర్వ్‌లోకి వెళ్లిన తర్వాత కొంతకాలానికే ప్రాధాన్య ప్రాంతాల్లో పోస్టింగ్‌లు దక్కడం వెనుక ఉన్న కారణాలపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**లీగల్ అప్రోచ్ తో నిజాలు ఆగిపోతాయా? :** తాజాగా వెలువడుతున్న కథనాల నేపథ్యంలో సంబంధిత అవినీతి అధికారులు, పెన్ పవర్ పై చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది... ఆ ఆరోపణలు నిజమైతే పెన్ పవర్ కూడా లీగల్ గా కోర్టు మెట్లు ఎక్కేందుకు సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాం... వ్యవస్థలో లోపాలను, ఆధారాలతో సహా రాస్తున్న కథనాల్లో... జర్నలిజం లో ప్రాథమిక సూత్రం ప్రకారం, ప్రచురితమైన ప్రతి అంశం ఆధారాలు, పత్రాలు, బాధితుల వాంగ్మూలాలు, సంబంధిత శాఖల సమాచారం ఆధారంగానే ప్రచురించబడిందని పెన్ పవర్ వర్గాలు చెబుతున్నాయి. "కోర్టు వేదిక అయినా, విచారణ సంస్థల ముందు అయినా, ప్రజల ముందైనా వాస్తవాలను, ఆధారంతో సహా సమర్పించడానికి సిద్ధంగా ఉన్నాం" అని పెన్ పవర్ తెలుపుతుంది.

**ఇనాం భూముల ఆన్‌లైన్ రహస్యం..? :** ప్రస్తుతం ఎక్కువ చర్చకు దారి తీస్తున్న అంశం ఇనాం భూముల వ్యవహారం. ప్రభుత్వ ఉత్తర్వులు (జీ.ఓ.) పూర్తిస్థాయిలో అమల్లోకి రాకముందే కొన్ని భూములు ఆన్‌లైన్ రికార్డుల్లోకి ఎలా వచ్చాయన్నది ప్రశ్నగా మారింది. ఆ ప్రక్రియను ఎవరు నిర్వహించారు..? ఏ అధికారుల అనుమతులు తీసుకున్నారు..? సంబంధిత ఫైళ్లలో ఉన్న నోట్ ఫైళ్లు ఏమి చెబుతున్నాయి..? డిజిటల్ ఎంట్రీలకు బాధ్యత వహించిన వారు ఎవరు..? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉందని భూస్వాములు, బాధితులు కోరుతున్నారు.

**రత్నం తెచ్చిన ఫైళ్ల వెనుక ఏముంది..? :** స్థానికంగా "రత్నం ఫైళు"గా చర్చకు వచ్చిన కొన్ని భూవ్యవహార పత్రాలు ఇప్పుడు ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. వాటిలోని వివరాలు, భూముల హక్కుల మార్పులు, రికార్డుల సవరణలు, సంబంధిత అధికారుల పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఫైళ్లలోని ప్రతి అంశాన్ని స్వతంత్ర విచారణకు అప్పగిస్తే మరిన్ని విషయాలు బయటపడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఆకివీడు – తాడేపల్లిగూడెం – పెంటపాడు లింక్ ఏమిటి? :** సునీల్ ఆకివీడు నుంచి తాడేపల్లిగూడెం, అక్కడి నుంచి పెంటపాడు వరకు సాగిన పరిణామాలు ఇప్పుడు ప్రత్యేకంగా చర్చకు వస్తున్నాయి. కొంతకాలంగా బయటకు వచ్చిన సమాచారంలో మళ్లీ తాడేపల్లిగూడెం చేరేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం వినిపిస్తోంది. ఈ ప్రయత్నాల వెనుక ఎవరి మద్దతు ఉంది? ఏ వర్గాలు పనిచేస్తున్నాయి? అన్న అంశాలు ఆసక్తిని పెంచుతున్నాయి.

**స్టేషన్‌లో కీలక నిర్ణయాలపై మామ 'జీ' ప్రభావం ఉందేదా..? :** ఆ అధికారి బదిలీ జరిగితే.. ఇక స్టేషన్ లో వ్యవహారాల్లో వారి పాత్ర ఏమిటి..? బయటకు కనిపించని అంతర్గత సమీకరణాలు ఏమైనా ఉన్నాయా..? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికే పనిలో సంబంధిత వర్గాలు ఉన్నాయని విశ్వాసనీయ సమాచారం.. ఇదే సమయంలో బాదంపప్పు వెనుక ఉండి వ్యవహారాలను ప్రభావితం చేస్తున్నారని ప్రచారంలో ఉన్న మామ 'జీ' పాత్రపై కూడా అనేక ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కీలక నిర్ణయాల దగ్గర నుంచి పోస్టింగ్‌ల వరకు ఆయన ప్రభావం ఉందని అనే చర్చ కొనసాగుతోంది.

**నిజాలు బయటపడాల్సిందే :** ట్రాన్స్‌ఫర్లు, ఆరోపణలు, ప్రతిఆరోపణలు, లీగల్ నోటీసులు, ఫిర్యాదులు– ఇవన్నీ ఒకవైపు అయితే, బాధిత ప్రజలు మాత్రం ఒకటే ప్రశ్న అడుగుతున్నారు. "ఏం జరిగింది..? ఎవరు చేశారు..? చట్టం ఏమంటోంది..?" సమాధానాలు ఫైళ్లలో ఉన్నాయా..? కోర్టుల్లో బయటపడతాయా..? లేక విచారణ సంస్థల నివేదికల్లో వెలుగులోకి వస్తాయా..? అనేది వేచి చూడాల్సిందే..!

**బాదంపప్పు బాగోతాలు -- ఎపిసోడ్ 18లో**
**"వి.ఆర్‌ల వెనుక అసలు కథ ఏమిటి..? కీలక పోస్టింగ్‌లకు దారి తీసిన అదృశ్య శక్తులు ఎవరు..?"**
**"ఇనాం భూముల నుంచి ఆన్‌లైన్ రికార్డుల వరకు... ఫైళ్లలో దాగిన సంతకాలు ఎవరివి..?**

# క్రికెట్ ఆడిన మల్లారెడ్డి.. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో పాఠశాలల ప్రారంభోత్సవం

మేడ్చల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మాజీ మంత్రి మల్లారెడ్డి సరికొత్త అడుగులు వేశారు. స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త విద్యా సంస్థలను ఆయన ప్రారంభించారు. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాల బ్రాంచ్‌లను మల్లారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సరదాగా గడిపారు. వారితో క్రికెట్ ఆడి, అక్కడి వాతావరణంలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ మల్లారెడ్డి చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ... తనను వరుసగా మూడుసార్లు గెలిపించిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. వారికి కృతజ్ఞతగా వారి పిల్లలకు అతి తక్కువ ఫీజులతోనే నాణ్యమైన కార్పొరేట్ విద్యా సౌకర్యాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో
భాగంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక సీఎంఆర్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని పాఠశాలలను ప్రారంభిస్తామని, నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయడమే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్లు శ్రీదేవి, శిరీష, మున్సిపల్ చైర్మన్ జామూ రవి, మాజీ లైబ్రరీ చైర్మన్ భాస్కర్ యాదవ్, జగన్ రెడ్డి, దయానంద్ యాదవ్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకి ఆరోగ్యం, శక్తి కలగాలి

- మొదటి పేజి తరువాయి
ఆధ్వర్యంలో విజయవాడలో భారీ ర్యాలీ నిర్వహించగా... పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. మహిళలు అమ్మవారికి సారె సమర్పించి రాష్ట్రం శాంతి, సుభిక్షాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బుద్దా వెంకన్న... ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి మరింత పురోగతి అందించేలా చంద్రబాబుకి ఆరోగ్యం, శక్తి కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే గత ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న అవకతవకలను ప్రజలు గమనించారని,
అందుకే ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు కూటమికి బలమైన మద్దతు అందించారని గుర్తుచేశారు. వరదలు వంటి ప్రకృతి విపత్తులను రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. వయసు పెరిగినా చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు.

# జగన్ పేరులో 'జీ' అంటే 'జెన్ జీ' కాదు.. గొడ్డలి.. విధ్వంసమే ఆయన ఎజెండా

- మొదటి పేజి తరువాయి
సంధించారు. జగన్ తెచ్చిన కంపెనీలు కేవలం ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్ వంటి మద్యం బ్రాండ్లు మాత్రమేనని ఆరోపించారు. "జగన్ పేరులో ఉన్న 'జీ' అంటే జెన్–జీ అనుకుంటున్నారు. కానీ, ఆ జీకి అసలు అర్థం 'గొడ్డలి'. విధ్వంసమే ఆయన ఎజెండా" అని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. తమది గూగుల్ అయితే వాళ్లది గొడ్డలని, తమది ఫైటర్ జెట్స్ అయితే వాళ్లది ఫ్యాక్షన్ అని, తమది కియా అయితే వాళ్లది కిడ్నాప్ అని పోల్చారు.

### రెండేళ్ల పాలనలో ప్రశాంతత

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొందని లోకేశ్ అన్నారు. గతంలో మాదిరిగా దాడులు, జేసీబీలతో కూల్చివేతలు, కబ్జాలు, హత్యలు, బెదిరింపులు లేవని చెప్పారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే చంద్రగిరి గడ్డపై చెప్పాను. వెంకన్నతో పెట్టుకోవద్దు, మాడి మసైపోతావని జగన్‌ను హెచ్చరించాను. ఆయన వినకుండా స్వామితోనే పెట్టుకున్నారు, ఫలితం 2024లో చూశారు" అని గుర్తుచేశారు. వై నాట్ 175 అన్నవారికి ప్రజలు 11 సీట్లు ఇచ్చారని, సిద్ధం అన్నవారికి ప్రజలు యుద్ధం ప్రకటించారని అన్నారు.

### డీఎస్సీపై జగన్ విమర్శలు.. రాజ్యాంగంపై దాడి

చిన్నప్పుడు పదో తరగతి పేపర్ లీక్ కేసులో దొరికినప్పుడు టీచర్లు కొట్టారనే కోపంతోనే జగన్ ఉపాధ్యాయులపై కక్షగట్టారని లోకేశ్ ఆరోపించారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన చరిత్ర జగన్‌దని విమర్శించారు. మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 226 కేసులు వేశారని, అయినా 150 రోజుల్లో 16,347 పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. ఇప్పుడు డీఎస్సీపై జగన్ చేస్తున్న ఆరోపణలు తనపైనో, ప్రభుత్వంపైనో కాదని, నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ప్రశ్నించడమేనని అన్నారు.

### అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. పెన్షన్‌ను రూ.2000 నుంచి ఒకేసారి రూ.4000కు పెంచామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, 16,347 డీఎస్సీ పోస్టులతో పాటు 6,000 కానిస్టేబుల్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా మరో 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, 'దీపం–2' కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలతో జనరంజక పాలన అందిస్తున్నామన్నారు.

### డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే ప్రపంచంలో భారత్‌కు గౌరవం పెరిగిందని లోకేశ్ అన్నారు. ఏపీలో ఉన్నది సాధారణ డబుల్ ఇంజన్ సర్కార్ కాదని, ఇది 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' అని అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు, ఫైటర్ జెట్ ప్రాజెక్టు వంటివి సాకారమయ్యాయని తెలిపారు. త్వరలోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు అహంకారానికి పోకుండా, ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలని, ప్రజలకు చేసిన మంచి పనులను వివరించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు.

## ప్రజల తీర్పే చరిత్రను మార్చింది.. ఏపీ పునర్నిర్మాణానికి కూటమి కట్టుబడి ఉంది

- మొదటి పేజి తరువాయి
సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చారిత్రక విజయానికి కారణమైన ప్రజలకు, కూటమి శ్రేణులకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. "రెండేళ్ల క్రితం ప్రజలు మాకు కేవలం అధికారాన్ని ఇవ్వలేదు.. ఒక పెద్ద బాధ్యతను అప్పగించారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితం. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం కూటమి ఏర్పడింది. అధికారాన్ని పంచుకోవడం కోసం కాదు.. బాధ్యతను పంచుకోవడం కోసం ఈ కూటమి ముందుకొచ్చింది" అని పవన్ అన్నారు. జనసేన కేవలం 21 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ, ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాల్లో విజయం సాధించడం తమపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధికి కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ఎన్డీయే ప్రభుత్వ సమష్టి కృషి వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోగలిగామని తెలిపారు. దేశంలో అత్యధిక కాలం నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఇటీవల జరిగిన విశాఖ స్టీల్ ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని పవన్ పేర్కొన్నారు. ఆ దుర్ఘటన కారణంగానే ఈ నెల 9న జరగాల్సిన కార్యక్రమాన్ని వాయిదా వేసి ఇప్పుడు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# టాటాలను బెంగాల్‌కు తిరిగి తీసుకొస్తాం

- మొదటి పేజి తరువాయి
రాష్ట్రంలో పెద్దఎత్తున టాటా గ్రూప్ పెట్టుబడులు తీసుకురావడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. త్వరలో బెంగాల్ పారిశ్రామిక వైభవాన్ని పునరుద్ధరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో సింగూర్, నందిగ్రామ్ ఆందోళనలకు దారితీసిన తప్పులను పునరావృతం చేయకుండా పెట్టుబడులను ఆకర్షించి, ఉద్యోగాలు సృష్టిస్తామన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

### టాటాలు బెంగాల్ నుంచి ఎందుకు వెళ్లిపోయారంటే..?

2006లో పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీ జిల్లా సింగూర్‌లో టాటా మోటార్స్ 'నానో' కార్ల తయారీ కర్మాగారాన్ని ఏర్పాటుచేయడానికి అప్పటి వామపక్ష ప్రభుత్వం దాదాపు వెయ్యి ఎకరాల భూమిని సేకరించింది. అయితే, బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ నేతృత్వంలో భారీ ఉద్యమం జరిగింది. తీవ్ర నిరసనల కారణంగా 2008 అక్టోబరులో టాటా గ్రూప్ ఆ ప్రాజెక్ట్‌ను బెంగాల్ నుంచి గుజరాత్‌కు తరలించింది. 2016లో దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ భూసేకరణను రద్దు చేసి, రైతులకు భూములను అప్పగించాలని చారిత్రక తీర్పునిచ్చింది.

# 'అఖండ' కాంగ్రెస్ దిశగా అడుగులు? ఆ పార్టీలు విలీనం కానున్నాయా?

- మొదటి పేజి తరువాయి
పొత్తు కాదని, విలీనం స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని చెప్పడం మరింత ఆసక్తిని రేకెత్తించింది.

### కాంగ్రెస్ నేతల సంకేతాలు

ఇటీవల శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ కూడా కాంగ్రెస్

## పాలకులం సేవకులం.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

- మొదటి పేజి తరువాయి
ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందిస్తూ, గత వైసీపీ ప్రభుత్వం మిగిల్చి వెళ్లిన సవాళ్లు, సంక్షోభాలను అధిగమించి, ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చంద్రబాబు తన అభిప్రాయాలను పంచుకున్నారు. "ఐదు కోట్ల ప్రజల అపారమైన నమ్మకంతో ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సరిగ్గా రెండేళ్లు పూర్తయింది. గత ప్రభుత్వం సవాళ్లు, సంక్షోభాలు, అపరిష్కృత సమస్యల వారసత్వాన్ని మిగిల్చి వెళ్లగా, వాటన్నింటినీ అధిగమించి మేము ముందుకు సాగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.
పాలనపై తమ ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ.. "అధికారం ఒక బాధ్యత అని, పాలకులు ప్రజలకు సేవకులని మా ప్రగాఢ నమ్మకం. ప్రతి పౌరుడు, ప్రతి కుటుంబం, సమాజంలోని ప్రతి వర్గం విజయం, శ్రేయస్సే మా ఎజెండా. వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు. ఈ రెండేళ్ల ప్రయాణంలో కేంద్ర ప్రభుత్వ సహకారానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "రాష్ట్ర అభివృద్ధికి ప్రతి అడుగులో అండగా నిలుస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ప్రజల తరపున నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భాగస్వామ్యంతో 'స్వర్ణాంధ్ర' దిశగా పయనిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. తమకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. పునరుద్ధరించబడిన ఆశావాదం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా 'ఎక్స్'లో స్పందించారు. "రెండేళ్ల క్రితం, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక కొత్త ప్రారంభం కోసం ఎన్డీఏపై నమ్మకం ఉంచారు. మా ముందున్న సవాళ్లు చాలా పెద్దవి. రాష్ట్ర భవిష్యత్తుపై తిరిగి విశ్వాసం నింపడం అంత సులభమైన పని కాదు" అని ఆయన పేర్కొన్నారు. "గడిచిన రెండేళ్లలో ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో బలమైన కేంద్ర–రాష్ట్ర భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి వృద్ధి, అవకాశాలు, అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం జరిగింది. ఇంకా చేయాల్సింది చాలా ఉన్నప్పటికీ, ఈ రోజు మన ప్రజల్లో పునరుద్ధరించబడిన ఆశావాదం, రాష్ట్రం సరైన దిశలో పయనిస్తోందన్న విశ్వాసం మాకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తోంది. ప్రజలు మాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు" అని రామ్మోహన్ నాయుడు తన పోస్టులో పేర్కొన్నారు.

# సుప్రీం తీర్పు ఎదురుదెబ్బ కాదు

- మొదటి పేజి తరువాయి
అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు. అయితే, రెండేళ్లకు పైగా శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల వివరాలు మాత్రమే వెల్లడించాల్సి ఉంటుందని, ఈ కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని ఆమె తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.

# బాలారంలో అట్టహాసంగా మన బడి మన పండుగ ప్రారంభం.



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 12:** కొయ్యూరు మండలం బాలారం ఎంపీపీ పాఠశాలలో మన బడి మన పండుగ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలుపులు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి -2 హాజరైన ఈ పాఠశాల ప్రారంభం రోజు బడికి వచ్చే పిల్లలు సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు,మరుగుదొడ్లు, నీటి సౌకర్యాలు విద్యుత్, సర్వం సిద్ధం చేసుకున్నారు. కొత్తగా నియమితులైన ఒకటవ తరగతి పిల్లలకు , పాత విద్యార్థులు పూల బోకెలతో ఘనంగా స్వాగతం పలుకుతూ పాఠశాలకు ఆహ్వానించటం చేశారు. ఎం ఈ ఓ కిషోర్ కుమార్ హెచ్ ఎం తలుపులు తోటి ఉపాధ్యాయులు కలిసి విధ్యార్థులకు తల్లిదండ్రులు పాఠశాల విద్యా కమిటీ సభ్యులు చైర్మెన్ ఈ పాఠశాల ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి విద్యా అభివృద్ధికి తమంతా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కృషి చేస్తామని తెలియజేశారు.

# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# లీన చారిటబుల్ ట్రస్ట్ చిల్డ్రెన్స్ హోమ్ లో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు జన్మదిన వేడుకలు

## చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 12:** మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలోని లీన చారిటబుల్ ట్రస్ట్ చిల్డ్రెన్స్ హోమ్ వద్ద ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా చిల్డ్రెన్స్ హోమ్‌లోని చిన్నారులకు భోజనాలు ఏర్పాటు చేసి, వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయగా, కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో సాగింది.పసి హృదయాలతో చిన్నారులు అందించిన శుభాకాంక్షలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం చిన్నారులతో కలిసి అభిమానులు, నిర్వాహకులు సంతోషాన్ని పంచుకున్నారు.మాజీ మంత్రి బాలరాజు అభిమానులు, బంధుమిత్రులు, పార్టీ శ్రేణులు వివిధ రూపాల్లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాసేవా కార్యక్రమాలను పలువురు కొనియాడారు.






# మత్తు పదార్దాల వినియోగానికి దూరంగా ఉండాలని ర్యాలీ.

### ఎస్ ఐ కిషోర్ వర్మ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ.

**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 12:** గిరిజన ప్రాంతాల్లో నేటికీ కొనసాగుతున్న గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం పట్ల ప్రజలు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ పోలీసుల ఆధ్వర్యంలో డౌనూరు వారపు సంతలో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని డౌనూరు వారపు సంతలో శుక్రవారం ఎస్ ఐ కిషోర్ వర్మ ఆధ్వర్యంలో ఇక్కడ సంతకు వచ్చే ప్రజలకు మహిళల భద్రతకు సంభంధించిన చట్టాలు, సైబర్ మోసాల నుండి రక్షణ, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన కల్పించారు. అనంతరం వారందరి తో ఎస్ ఐ ర్యాలీ జరిపారు. అనంతరం వారితో సమావేశం ఏర్పాటు చేసి గంజాయి వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితాలపై కలిగే ప్రతికూల ప్రభావాల పై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.


# వ్యవసాయ మార్కెట్ యార్డును గిరి రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఊర్మిళ.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 12.** వ్యవసాయ మార్కెట్ యార్డును గిరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కిలో ఊర్మిళ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి సమావేశం శుక్రవారం చౌడుపల్లి గ్రామ సమీప మార్కెట్ యార్డ్ వద్ద మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగ్గన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా మార్కెట్ యార్డుకు వస్తున్న ఆదాయం, అవుతున్న ఖర్చులపై చైర్ పర్సన్ కు, సభ్యులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఊర్మిళ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలు మార్కెట్ యార్డ్ ద్వారా అందించేందుకు సభ్యులతో పాటు వ్యవసాయ శాఖ సహకరించాలని ఆమె కోరారు. మన్య ప్రాంతంలో సాగయ్యే వ్యవసాయ, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, రవాణా ద్వారా మార్కెట్ యార్డు కు అధిక ఆదాయం వచ్చే అవకాశాలను అన్వేషించాలని మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగ్గన్న, సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెదిరెడ్ల బేతాళుడు, చెన్నకేశవ నాయుడు, సేవ ఈశ్వరమ్మ, నంబారి సత్యవతి, చింతాడ అప్పారావు, కిముడు కృష్ణమూర్తి (పండు), కిత్త లోవ వరలక్ష్మి, శరబన్న దొర లతో మరికొందరు డైరెక్టర్లు, టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, గోపి నాయక త్రినాధ్, మార్కెట్ యార్డ్ సిబ్బంది సందక కృష్ణమూర్తి, రహిమాన్, గోకాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# పీఎం జన్‌మన్ గృహాల బిల్లులు మంజూరు చేయాలని వినతి




ఐటీడీఏ గ్రీవెన్స్‌లో ఎంపీపీ బోయిన కుమారి విజ్ఞప్తి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జీకేవీధి పంచాయతీ పరిధిలోని పాములాయి, టంగుళ్లగొంది, చెరుకుంపాకలు గ్రామాలకు చెందిన లబ్ధిదారుల పీఎం జన్‌మన్ గృహాల బిల్లులను త్వరితగతిన మంజూరు చేయాలని ఎంపీపీ బోయిన కుమారి ఐటీడీఏ నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధికారులను కోరారు. గ్రామస్తులతో కలిసి గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఆమె, పీఎం జన్‌మన్ గృహాలకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సాంకేతిక కారణాలతో బిల్లులు నిలిచిపోయిన లబ్ధిదారులకు కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుని, వారి బిల్లులు మంజూరయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.గిరిజన ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు వేగవంతం కావాలంటే పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గూడెంకొత్తవీధి వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు వంతల అరుణ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# రెండేళ్ల పాలనపై వైఎస్సార్‌సీపీ నిరసన ర్యాలీ

### చంద్రబాబు మేనిఫెస్టో ప్రతుల దహనం




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,జూన్ 12:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం పాడేరు జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు నాయకత్వం వహించారు.క్యాంపు కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా వీఆర్ ఫంక్షన్ హాల్ వరకు పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగ భృతి, డీఎస్సీ నియామకాలు, ఉద్యోగుల సమస్యలు, రైతు సంక్షేమం, మహిళల భద్రత, ఆరోగ్యశ్రీ సేవలు తదితర అంశాల్లో ప్రభుత్వం హామీలకు భిన్నంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.రాష్ట్రంలో ప్రజా సమస్యలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై దృష్టి సారించడం లేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ పరిశీలకుడు ఏడువాక సత్యారావు, వివిధ మండలాల ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 15న కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభ



### అధిక సంఖ్యలో పాల్గొనాలని నాయకులకు పిలుపు

**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 12:** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 15వ తేదీన భారీ విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు కుమ్మరిపుట్టులోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని శంకరన్ ఆడిటోరియంలో ఈ సభ జరగనుంది. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడంతో పాటు పార్టీ శ్రేణులను మరింత ఉత్తేజపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఐదు మండలాల కూటమి నాయకులు, రాష్ట్ర స్థాయిలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కమిటీలు, గ్రామ కమిటీ సభ్యులు, ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, అలాగే టీడీపీ, బీజేపీ, జనసేన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.విజయోత్సవ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి క్యాంపు కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

# విమల విద్యాలయం పునర్జీవంతో సాకారమైన ఉక్కునగర ప్రజల కల

**మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధి, పట్టుదలతో విద్యార్థులు--ఉపాధ్యాయ కుటుంబాల్లో కొత్త ఆశలు**

**గాజువాక:పెన్ పవర్,జూన్ 12** ఉక్కునగర ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ విశాఖ విమల విద్యాలయం పునరుద్ధరణతో వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయ కుటుంబాల్లో మళ్లీ ఆశలు చిగురించాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒకప్పుడు స్టీల్ ప్లాంట్ ఎయిడెడ్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలిచిన విమల విద్యాలయం మనుగడే ప్రశ్నార్థకంగా మారిన క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం సంతోషకరమన్నారువిమల విద్యాలయాన్ని ప్రభుత్వ పాఠశాలగా కొనసాగించే నిర్ణయం అనంతరం జిల్లా కలెక్టర్ అభిషేక్ కిషోర్, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, డిప్యూటీ డీఈఓ సోమేశ్వరరావుతో కలిసి పాఠశాలను సందర్శించిన సందర్భంగా పల్లా శ్రీనివాసరావు విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యా బోధనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.విమల విద్యాలయం సమస్య పరిష్కారం కోసం గత ఏడాది కాలంగా నిరంతరంగా కృషి చేశానని పల్లా తెలిపారు. ఢిల్లీలో పలుమార్లు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలిసి వినతిపత్రాలు సమర్పించడంతో పాటు, విశాఖ పర్యటనలకు వచ్చిన ప్రతిసారీ సమస్య తీవ్రతను వివరించి పాఠశాల భవిష్యత్తును కాపాడాలని కోరానన్నారు. ఎంపీ శ్రీభరత్ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి పరిష్కారం కోసం అవిశ్రాంతంగా ప్రయత్నించానని . ఏడాది కాలంలో 30కి పైగా వినతిపత్రాలు సమర్పిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం పట్టువదలకుండా కృషి చేశానన్నారు. సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వారు సానుకూలంగా స్పందించారని పల్లా తెలిపారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని విద్యార్థుల చదువులకు అంతరాయం కలగకూడదనే సంకల్పంతో ప్రత్యేక చొరవ చూపారన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ విమల విద్యాలయం పునరుద్ధరణకు మార్గం సుగమం చేశారని కొనియాడారు.

విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్న మంత్రి నారా లోకేష్ విమల విద్యాలయం విషయంలో చూపిన చిత్తశుద్ధి, నిబద్ధత, దూరదృష్టి, పట్టుదల అభినందనీయమని పల్లా అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధ్యాయుల జీవనోపాధి, ఉక్కునగర ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం వల్ల నేడు ఈ విద్యా సంస్థకు పునర్జీవం లభించిందన్నారు. సమస్యను కేవలం పరిపాలనా అంశంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి పరిష్కారం చూపడం లోకేష్ నాయకత్వానికి నిదర్శనమన్నారు. గతంలో స్టీల్ ప్లాంట్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాఠశాల భవిష్యత్తు అనిశ్చితిలో పడిపోయి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి విమల విద్యాలయాన్ని పరిరక్షించడం ద్వారా వేలాది కుటుంబాలకు భరోసా కల్పించిందన్నారు. ఈ నిర్ణయంతో 32 మంది బోధనా, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ భద్రత లభించడంతో పాటు, ఉక్కునగరంలోని వందలాది మంది విద్యార్థుల విద్యాభవిష్యత్తు సురక్షితమైందన్నారు.

వచ్చే ఏడాది నుంచి విశాఖ విమల విద్యాలయం - బిసి రోడ్డు , పెదగంట్యాడ పాఠశాలను కూడా ప్రభుత్వపరంగా నడిపించేందుకు ప్రక్రియ ప్రారంభించమని అని అన్నారు.

విమల విద్యాలయం పునరుద్ధరణ కేవలం ఒక పాఠశాల కొనసాగింపుకు సంబంధించిన అంశం కాదని , ఉక్కునగర ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధ్యాయ కుటుంబాల జీవనోపాధిని పరిరక్షించిన చారిత్రాత్మక నిర్ణయమని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్లు పొందడం విద్యా సంస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. భవిష్యత్తులో విమల విద్యాలయం మరింత అభివృద్ధి చెంది గాజువాక ప్రాంతంలో నాణ్యమైన విద్యకు మరోసారి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విమల విద్యాలయం పునరుద్ధరణకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, ఎంపీ శ్రీభరత్, జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు, ఉక్కు పరిశ్రమ యాజమాన్యానికి పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, ఎపి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు , కనీస వేతనం బోర్డు మెంబర్ విల్లా రామ్మోహన్, అడుసమిల్లి దీప్తి, కోగంటి లెనిన్, ములకలపల్లి పెంటయ్య, మనాపురం గణపతి, సాయి వర్మ, ఊరుకుటి అప్పలరాజు, అరుగుల మణి, పల్లా పెంటా రావు, ఉపాధ్యులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఎస్ఐఆర్ కార్యకలాపాలపై బీఎల్వోలు, సూపర్వైజర్లకు శిక్షణ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 12**:మండలంలోని అన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), సూపర్వైజర్లకు శుక్రవారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించినట్లు తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యకలాపాలకు సంబంధించిన విధివిధానాలు, మార్గదర్శకాలను సవివరంగా వివరించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఫారాల నింపే విధానం, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన ప్రక్రియతో పాటు ఇతర సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వహించాలని బీఎల్వోలు, సూపర్వైజర్లకు సూచించారు.అనంతరం ఎస్ఐఆర్ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన కిట్లను అన్ని బీఎల్వోలు, సూపర్వైజర్లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్నికల శాఖ సిబ్బంది, బీఎల్వోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మూడేళ్లుగా నిరుపయోగంగా వాటర్ ప్లాంట్

వాడుకలోకి తీసుకొస్తే ప్రజలకు మేలు: వైసీపీ నేత అరికట్ల ఆంజనేయులు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 12:** మండలంలోని ఆర్వీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో మూడేళ్లుగా వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మూలన పడి ఉందని వైసీపీ నేత అరికట్ల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే రోగులకు స్థలం సరిపోదనే కారణంతో ఇప్పటివరకు దానిని వినియోగంలోకి తీసుకురాలేదని తెలిపారు. అయితే ఆసుపత్రి బయట తగిన ప్రదేశంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి వాడుకలోకి తీసుకొస్తే రోగులతో పాటు గ్రామ ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను నిరుపయోగంగా ఉంచడం వల్ల అది పాడైపోయే ప్రమాదం ఉందన్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, మూలన పడి ఉన్న వాటర్ ప్లాంట్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని అరికట్ల ఆంజనేయులు కోరారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆసుపత్రి ఆవరణలో లేదా అనువైన ప్రదేశంలో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి అందుబాటులోకి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉత్సాహంగా 'బడిపిలుస్తోంది' కార్యక్రమం

- రంపుల మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా నిర్వహణ




**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 12:** మండలంలోని పెదవలస ఫుల్ కాంప్లెక్స్ పరిధిలోని రంపుల మోడల్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం 'బడిపిలుస్తోంది' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో స్వాగత కార్యక్రమం, ప్రతిజ్ఞ చేయించడం, పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ-1) నర్సింగరావు మాట్లాడుతూ, బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంక్షేమ పథకాలను అర్హులైన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు తదితర సౌకర్యాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అర్హులైన ఉపాధ్యాయులను నియమించి బోధన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఐదేళ్లు నిండిన ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 రామన్న, రంపుల మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. రామకృష్ణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు ప్రకాష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రాంతంలో ముఖ హాజరు( ఫేషియల్ హాజర్) రద్దు చేయాలి.

- ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి.
- చౌడు పల్లి పంచాయతీ పశువుల బంధకాలనీ,పశువుల బంద, సత్యవరం గ్రామాలలో ఉపాధి కూలీలతో కలిసి గిరిజన సంఘం నిరసన.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 12.** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యదవిధిగా కొనసాగించాలినీ ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు అమలు చేస్తున్న ఫేషియల్ హాజర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పశువుల బంధ కాలనీ, పశువుల బందా, సత్యవరం గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పని ప్రదేశంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంలో సవరణ చేస్తూ పేదల ఆదివాసి కూలీలకు నష్టం కలిగించే మార్పులు తీసుకువచ్చిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వర్యం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయి అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు భారీ కోత విధించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆదివాసి ప్రాంతంలో మొబైల్ సిగ్నల్ సక్రమంగా లేకపోవడం ఫేషియల్ హాజర్ నమోదు సమస్యగా మారిందని, కూలీలు చేసిన పనికి తగిన విధంగా సమయానికి డబ్బులు అందని పరిస్థితి నెలకొందని చెప్పారు. తక్షణమే ఆదివాసి గిరిజన ప్రాంతంలోఫేసియల్ హాజర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్త పథకం పేరు మార్పులతో గతంలో కేంద్రం భరించిన 90% వాటాను 60 శాతానికి తగ్గించడం వల్ల రాష్ట్రాలపై అదనపు భారం పడుతుందని సాగిన చిరంజీవి పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కల్పన బకాయిలు కూలీల చెల్లింపుల్లో జాప్యం జరిగే అవకాశం ఉందని, దీంతోఉపాధి కూలీలు పనులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బల పరిచేందుకు కేంద్రంలోని బిజెపి ప్రయత్నిస్తుందని రాష్ట్రంలో టిడిపి జనసేన వైసిపి పార్టీలు దీనికి పూర్తిగా మద్దతిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పాత విధానంలోనే కొనసాగించాలనికోరారు.ఉపాధి కూలీలకు రోజు కూలీ 600 రూపాయలు కు పెంచాలని 200 రోజులు పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే పనిచేయటానికి పనిముట్లు,పని ప్రదేశంలో టెంట్లు మంచినీరు మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లను ప్రభుత్వాలు పట్టించుకోకపోతే ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు బండి రమణ, జి. బొంజి బాబు, జి.గోవిందరావు, టీ.సింహాచలం, జి.సూరిబాబు,జి సిట్టన్న, పి. చంటిబాబు, ఎం. గోవిందరావు, ఎం. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అభివృద్ధియే ఆదివాసీ మిత్ర సంస్థ. ముఖ్య ఉద్దేశం



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 12.** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా, పెదబయలు,పాడేరు, హుకుంపేట మండలాల్లో 90 గ్రామాల్లో గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఒక స్వచ్ఛంద సేవ సంస్థ ఆదివాసి మిత్ర సంస్థ . ఈ యొక్క సంస్థ గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సామాజిక,ఆర్థిక సవాళ్ల ను పరిష్కరించటంలో పనిచేస్తుంది.ముఖ్యంగా వాతావరణ మార్పులు ప్రభావాలు, స్థిరమైన జీవనోపాధులను ప్రోత్సహించడం, గిరిజనులు హక్కులు , వనరులు,విద్యా, ఆరోగ్య సంరక్షణ, మహిళలు సాధికారత, గ్రామ స్థాయి లో సంస్థలు బలోపేతం చేయడం,వాటి ద్వారా పరిపాలన మెరుగుపరచడం,ఉమ్మడి వ్యాపార వ్యవస్థను అభివృద్ధి చేయడం, స్త్రీ, పురుషుల సమానత్వన్నీ పెంపొందించటం, మరియు గిరిజనులు సంస్కృతి , సాంప్రదాయాలు పరిరక్షణపై ఈ యొక్క సంస్థ పనిచేస్తుంది. సంస్థ సీఈవో మన్మధరావు ఆదేశాలమేరకు ప్రతి గ్రామంలో పైన తెలిపిన కార్యక్రమాలపై రైతులకు, సిబ్బంది వారి గ్రామంలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే పెదబయలు మండలం పెదకోడపల్లి పంచాయతీ, తాడేపుట్టు గ్రామంలో సంస్థ క్లస్టర్ కోఆర్డినేటర్ నందిబోయిన ధర్మారావు ఆదేశాలమేరకు గ్రామంలో పై అంశాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు .మహాసభ కోఆర్డినేటర్ ధనలక్ష్మి మాట్లాడుతూ. ప్రతి ఒక్క గిరిజనుడు. గిరిజన హక్కులు,చట్టాలపై మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని,అలాగే లింగా వివక్షత లేకుండా సమానత్వంతో ముందుకు నడిచి నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ కోఆర్డినేటర్ వెంకట లక్ష్మీ మాట్లాడుతూ.. మీరూ పండించే పంటలు వరి, పసుపు కాఫి, మిరియాలు, చిరుధాన్యాలు వంటివి ప్రకృతి వ్యవసాయ విధానం చేయడం వల్ల ఖర్చు, మరియు శ్రమ తగ్గి అధిక లాభాలు పొందడానికి అవకాశాలు ఉంటాయని సూచించారు.ఈ పంటపై మా సంస్థ రైతులకు అన్నిరకాల ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. పండిన పంటను దళారి వ్యవస్థ వద్ద మోసపోకుండా ఉమ్మడి మార్కెటింగ్ చేసుకొని మ్యాక్స్ సొసైటీ అందించడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మహాసభ గ్రామమిత్ర వెంకటరమణ, ఔట్లెట్ గ్రామ మిత్ర బంగారయ్యమరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు రెండేళ్లు కార్యక్రమం ఘనంగా నిర్వహించిన వైసీపీ శ్రేణులు




**గాజువాక :పెన్ పవర్, జూన్ 12:**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం గాజువాక నియోజకవర్గంలో ఐదు వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించి తెలుగుదేశం మేనిఫెస్టో, బాండ్ పేపర్లు, డీఎస్సీ భూతాన్ని దగ్ధం చేశారు. ర్యాలీకి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు , పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు తిప్పల నాగిరెడ్డి , గాజువాక నియోజకవర్గం పరిశీలకుడు పసుపులేటి బాలరాజు , రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రాం , దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీని ప్రారంభించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హమ్మయ మా ఊరి. నీటి కష్టాలు తీరాయి.

మునిరిపాడు గ్రామం లో బోర్ వెల్ నిర్మాణం పై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

**హుకుంపేట జూన్ 12 పెన్ పవర్ :**అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం, చీకుమద్దుల పంచాయితీ, ముసిరి పాడు గ్రామం లో త్రాగు నీటి సమస్య పరిస్కారానికి ఎట్టకేలకు మోక్షం లభించింది.

ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ ఏఈ జగదీశ్ ఆధ్వర్యంలో బోర్ వెల్ నిర్మాణం జరిగింది.

ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కొండ తాబేలి నారాయణ రావు, కొండ తాబేలి ఆనంద్ రాయుడు మాట్లాడుతూ. గ్రామం నెలకొన్న త్రాగు నీటి సమస్యను హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు కు చెప్పగానే అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి దృష్టిలో తీసుకెళ్లి బోర్ వెల్ మంజూరు చేయించారని,మా ముసిరి పాడు గ్రామ ప్రజల తరుపున జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీ ఓ,హుకుంపేట వైస్ ఎంపీపీ, ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ ఏఈ,ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ, స్పెషల్ ఆఫీసర్, మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, విద్యుత్ మోటార్ వేస్తే శాశ్వత పరిస్కారం లభిస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో.గ్రామీణ త్రాగు నీటి సరఫరా శాఖ వర్క్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ,ఎంపీడీఓ సిబ్బంది బాకూరు రామ రాజు,గ్రామ పెద్దలు కొండ తాబేలి ఆనంద్ రాయుడు,వంతాల రంగారావు వు, వార్డ్ మెంబర్ లు నాగేశ్వర్ రావు,సురేష్, గ్రామస్తులు చిట్టి బాబూ,భీమన్న, రవి బాబు,మహిళలు వంతాల కాంతామ్మ, చిలకమ్మ, రోజా, జ్యోతి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## బాధితుడికి సీఎం సహాయ నిధి చెక్ ను అందజేసిన టిడిపి శ్రేణులు




**గాజువాక:పెన్ పవర్, జూన్ 12:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనువాసరావు ఆదేశాలు మేరకు 73 వార్డు పరిధి పైడిమాంబ కాలనీ వాస్తవ్యులు దొప్ప పైడికొండకి ఆరోగ్య పరిస్థితి బాగోకపోవడము తో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం కావాలి అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనువాసరావు ని కోరగా గతంలో 10 లక్షల రూపాయిలు ఇవ్వడం జరిగింది అవి చాలక ఇబ్బంది పడుతున్నాము అని మరలా అడగగా 2 లక్షల రూపాయిలు లెటర్ ఆఫ్ క్రెడిట్ ముందస్తుగా ట్రీట్మెంట్ కావలిసిన అమౌంట్ ని చెక్ రూపంలో గాజువాక నియోజక వర్గ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనువాసరావు చేతుల మీద వారి కుటుంబ సభ్యుడు కి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో అందజేశారు. 73 వార్డు అధ్యక్షుడు సింగూరు అనంత్, స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధానకార్యదర్శి నమ్మి సింహాద్రి, స్టీల్ టి ఎన్ టి యు సి నాయకుడు వియ్యపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వేపై గ్రామసభలు, అవగాహన ర్యాలీలు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్,జూన్ 12:** మండలంలోని దామనాపల్లి పంచాయతీ పరిధిలోని పిప్పలదొడ్డి గ్రామం, దేవరపల్లి పంచాయతీ పరిధిలోని కోట్నపల్లి గ్రామాల్లో తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆధ్వర్యంలో రీ-సర్వే కార్యక్రమానికి సంబంధించి అవగాహన సదస్సులు, గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు రీ-సర్వే ప్రక్రియ, భూ హక్కుల రికార్డుల నవీకరణ, సర్వే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు వివరించారు. రీ-సర్వే వల్ల భూ వివాదాల పరిష్కారానికి, భూముల సరిహద్దుల నిర్ధారణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించి ప్రజలకు రీ-సర్వే ప్రాముఖ్యతను వివరించారు. గ్రామస్తులు రీ-సర్వే కార్యక్రమానికి సహకరించి, అవసరమైన పత్రాలను అందుబాటులో ఉంచాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు, ఎంపీటీసీ కృష్ణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ ధుమంతి సత్యనారాయణ, సర్వేయర్ శ్రీనివాస్, వీఆర్వోలు, దేశ గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపాలెంలో ఘనంగా సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్



**విజేతగా కొత్తపాలెం జట్టు.. రన్నరప్‌గా అన్నవరం**

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, జూన్ 12:** మండలంలోని వంచుల పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 40 జట్లు పాల్గొని క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల అనంతరం అన్నవరం, కొత్తపాలెం జట్లు ఫైనల్‌కు చేరాయి. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన కొత్తపాలెం జట్టు విజేతగా నిలవగా, అన్నవరం జట్టు రన్నరప్‌గా నిలిచింది.విజేత జట్టుకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎంవివిఎస్ ప్రసాద్ బహుమతులు అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన అన్నవరం జట్టుకు జనసేన నాయకుడు గొర్ల వీర వెంకట్ బహుమతులు ప్రదానం చేశారు.టోర్నమెంట్‌లో విజేత, రన్నరప్ జట్లకు అందజేసిన షీల్డ్‌లను స్పాన్సర్ చేసిన సాగిన కృష్ణ, పడాల్ రీమల చేతన్‌లను ఎంవివిఎస్ ప్రసాద్ అభినందించారు. యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గూడెంకొత్తవీధి మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, గాబ్రియేల్ భూపతి, వెంకటరమణ, వీరముష్టి వీరస్వామి, బాలయ్య, పలువురు టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# దోడిపుట్టులో రైతులకు వరి విత్తనాలు పంపిణీ

**టీడీపీ మండల క్లస్టర్ కో కన్వీనర్ కొచ్చో కామరాజు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 12.**మండలంలో గల ధోడిపుట్టు పంచాయితీ కేంద్రంలో రైతులకు వరి విత్తనాల పంపిణీ చేసినట్లు టిడిపి మండల క్లస్టర్ ఓ కన్వీనర్, మాకవరం పంచాయతీ టిడిపి అధ్యక్షుడు కొచ్చో కామరాజు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలో గల తలబిరడ, దోడిపుట్టు, చిన్న సిందిపుట్టు, గోతోర్మొండా తదితర గ్రామాల రైతులకు వరి విత్తనాలను మండల తెలుగు రైతు అధ్యక్షుడు కిముడు ఉర్దోబ్ తో కలిసి పంపిణీ చేశామన్నారు. గిరి రైతులకు ముందుగా వరి విత్తనాలు పంపిణీ చేయడంతో పంటల దిగుబడి బాగుంటుందని, కూటమి ప్రభుత్వం గిరి రైతులకు 90 శాతం సబ్సిడీ ద్వారా విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. పంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాల రైతులు సబ్సిడీపై విత్తనాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెసా ఉపాధ్యక్షులు కిరసాని త్రినాథ్, టిడిపి నాయకులు కిరసాని మోహన్ రావు, సచివాలయం సిబ్బంది రంజిత్, ఝాన్సీ, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జీకేవీధి వైఎస్సార్‌సీపీ నాయకులు




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 12:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమంలో గూడెంకొత్తవీధి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో పాడేరులో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన నాయకులు, పాడేరు శాసన సభ్యుడు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజును కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వంతల అరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడు రీమల బాలకృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, మండల కార్యదర్శి మువ్వల చిన్నబ్బాయి, ధారకొండ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు పిల్ల బుజ్జిబాబు, జర్రెల పంచాయతీ ప్రధాన కార్యదర్శులు జోబా స్వామినాథం, వంతల రాజారావు, పాస్టర్ రాజు, గెమ్మెల రవి, కొర్ర సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తమ నిరసనను వ్యక్తం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## పశు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి.పశువైద్యాధికారి ప్రియదర్శిని



**జి.మాడుగుల.పెన్ పవర్. జూన్(12)** పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి ప్రియదర్శిని సూచించారు. జి.మాడుగుల మండలం కే.కోడపల్లి పంచాయతీ బంధవీధి గ్రామంలో శుక్రవారం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పశువులకు వచ్చే వివిధ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై పశు పోషకులకు అవగాహన కల్పించారు. వర్షాకాలం, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో పశువుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.
పశువులకు అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం





**గండేపల్లి,పెన్ పవర్,జూన్,12:**గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ ఫ్రెష్మన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "డేటా స్ట్రక్చర్ మరియు ఆల్గోరిథమ్స్ ద్వారా సమస్య పరిష్కార నైపుణ్యాలు" అనే అంశంపై మూడు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) విజయవంతంగా నిర్వహించబడింది.అధ్యాపకులు సమస్య పరిష్కార నైపుణ్యాలు, తార్కిక ఆలోచన విధానం మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కోడింగ్ పద్ధతులపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. డేటా స్ట్రక్చర్, ఆల్గోరిథమ్స్, కోడింగ్ ఇంటర్వ్యూ లకు సన్నద్ధత మరియు పోటీ ప్రోగ్రామింగ్ అంశాలపై పాల్గొన్న అధ్యాపకులకు సమగ్ర శిక్షణ అందించబడింది.స్మార్ట్ ఇంటర్వ్యూస్ సంస్థకు చెందిన కార్తీక్ రెడ్డి మరియు జి. నిఖిల్ రిసోర్స్ పర్సన్‌లుగా పాల్గొని సమస్యల పరిష్కార విధానాలు, కోడింగ్ నైపుణ్యాలు మరియు ఇంటర్వ్యూ ఆధారిత ప్రోగ్రామింగ్ అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. లీట్‌కోడ్, కోడ్‌చెఫ్ వంటి వేదికల ద్వారా సమస్యలను పరిష్కరించే విధానాలను ప్రాయోగికంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు చురుకుగా పాల్గొని, విద్యార్థులను కోడింగ్ ఇంటర్వ్యూలు, ఆన్‌లైన్ పరీక్షలు మరియు ఉద్యోగ అవకాశాల కోసం సమర్థవంతంగా సిద్ధం చేయడంలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు అధ్యాపకుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

## అన్నవరం దేవస్థానంలో పారిశుధ్య నిర్వహణపై ఈవో నల్లం సూర్య చక్రధర్ రావు సమగ్ర సమీక్ష





**అన్నవరం: పెన్ పవర్ జూన్ 12:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో పారిశుధ్య (శానిటేషన్) నిర్వహణపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) నల్లం సూర్య చక్రధర్ రావు శుక్రవారం ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానశీ పరిధిలో పారిశుధ్య బాధ్యతలు చూస్తున్న పద్మావతి శానిటేషన్ ఏజెన్సీ మేనేజర్, సూపర్వైజర్లతో ఈవో ప్రత్యేకంగా సమావేశమై, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై సుదీర్ఘంగా చర్చించారు.
ఈ సందర్భంగా ఈవో నల్లం సూర్య చక్రధర్ రావు మాట్లాడుతూ, ఇది సాధారణ కార్యాలయం కాదని, నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకునే పవిత్ర దేవాలయమని గుర్తుచేశారు. దేవాలయం కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, భక్తిభావంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఏజెన్సీ ప్రతినిధులకు, సిబ్బందికి స్పష్టంగా వివరించారు. రత్నగిరి కొండపైకి వచ్చే భక్తులకు అత్యుత్తమమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే దేవస్థానం ప్రథమ ప్రాధాన్యత అని, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు.
సమీక్షా సమావేశంలోని ముఖ్య నిర్ణయాలు/ఆదేశాలు:
ప్రత్యేక శ్రద్ధ – నిరంతర పర్యవేక్షణ: పవిత్ర పుణ్యక్షేత్రం కావడంతో పారిశుధ్య విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా సూపర్వైజర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి. కేటాయించిన పాయింట్లలో సిబ్బంది కచ్చితంగా అందుబాటులో ఉండాలి.
భక్తుల రద్దీకి తగ్గట్టు ప్రణాళికలు: సెలవు రోజుల్లోనూ, పర్వదినాల్లోనూ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా ఉంటుంది. అందుకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలతో అదనపు పారిశుధ్య చర్యలు చేపట్టాలి.
తక్షణ సమస్యల పరిష్కారం: ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, ప్రసాదం కౌంటర్లు, వ్రత మండపాలు, మరియు సత్రాల పరిసర ప్రాంతాలలో ఎక్కడికక్కడ వ్యర్థాలను తక్షణమే తొలగించాలి. ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే మేనేజ్‌మెంట్ వెంటనే స్పందించి సరిదిద్దాలి.
భక్తిభావం, ఆహ్లాదకర వాతావరణం: రత్నగిరి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని ఇవ్వడంతో పాటు, స్వచ్ఛంగా, సుందరంగా కనిపించేలా శానిటేషన్ ఏజెన్సీ మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.
ఈ సమావేశంలో దేవస్థాన అధికారులు రామకృష్ణ, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, పద్మావతి శానిటేషన్ ఏజెన్సీ మేనేజర్, ముఖ్య సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానంలో ప్రసాదం నాణ్యతను పరిశీలించిన



**అన్నవరం, పెన్ పవర్ జూన్ 12:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో భక్తులకు అందించే ప్రసాదం నాణ్యతపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) నల్లం సూర్య చక్రధరరావు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం ఆలయ ప్రసాదం తయారీ కేంద్రాన్ని (పోటు/భూతాధి) క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, తనిఖీలు చేపట్టారు.
ఈ పర్యవేక్షణలో భాగంగా ఈవో నిన్న తయారు చేసిన ప్రసాదాన్ని, అలాగే ఈరోజు సిద్ధం చేసిన ప్రసాదాన్ని స్వయంగా పరిశీలించారు. నిన్నటి ప్రసాదం నిల్వ ఉన్న తర్వాత కూడా అదే నాణ్యత, రుచితో ఉందా లేదా అనే అంశాన్ని ఆయన నిశితంగా తనిఖీ చేశారు. అనంతరం విక్రయ కేంద్రాల వద్ద ప్రసాదం యొక్క తూకాన్ని (బరువు) కూడా కొలిపించి చూశారు.
అధికారులకు స్పష్టమైన ఆదేశాలు:
ఈ సందర్భంగా ఈవో నల్లం సూర్య చక్రధరరావు మాట్లాడుతూ... స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు నిరంతరం ఒకే విధమైన నాణ్యత, అద్భుతమైన రుచితో కూడిన ప్రసాదాన్ని అందించడమే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ప్రసాదం ఎల్లప్పుడూ ఇదే రకమైన ఉత్తమ ప్రమాణాలను కలిగి ఉండేలా నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని ప్రసాదం సూపరింటెండెంట్ రామకృష్ణను, గుమస్తా చిక్కాల సాయిబాబును ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.
ఈ ఆకస్మిక తనిఖీల్లో దేవస్థానానికి చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 28 న ఏలూరులో జరగబోయే దళిత క్రైస్తవ సమర శంఖారావం సభను విజయవంతం చేయండి..

- కాకినాడ జిల్లా అధ్యక్షులు తంతాటి కిరణ్ కుమార్





**శంఖవరం పెన్ పవర్ జూన్ 12:-** దళితులు క్రైస్తవులు పై జరుగుతున్న దాడులపై జై భీమ్ రామ్ పార్టీ వ్యవస్థాపకులు మాజీ హైకోర్టు న్యాయమూర్తి జాడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తారీఖున ఏలూరులో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం లో తొండంగి మండలం. కొత్తపల్లి, పి.ఇ చిన్నాయి పాలెం లో అంబేద్కర్ విగ్రహం దగ్గర మండలంలో వున్న దళిత నాయకులు. పాస్టర్లు గ్రామ పెద్దలు సమక్షంలో జై భీమ్ రావ్ పార్టీ జె.బి.పి. కాకినాడ జిల్లా అధ్యక్షులు, తంతేటి. కిరణ్ కుమార్ పెద్దలు చేతుల మీదగా కరపత్రం చేయడం జరిగింది. తంతేటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దళితులకు క్రైస్తువులకు విలువ లేదు. ఎందుకంటే అధికారి పార్టీ రఘురామ కృష్ణంరాజు . డిప్యూటి స్పీకర్ మాట్లాడే మాటలు క్రైస్తువులను అగిచి వేసే విధంగా వున్నాయి. అన్ని ప్రభుత్వంలో వున్న ఏ ఏ ఒక్క నాయకుడు ఒక్కరు ఖండించక పోవడం చాలా భాధకరం. ఇటువంటి వ్యక్తిని ఖండించక పోవడం వెనుక ఏదో కుట్ర దాగి ఉందని . అనుమానం. వ్యక్తం చేశారు మనం అందరం, కలసి, మాజీ న్యాయ మూర్తి. సుప్రీకోర్టు. న్యాయ వాధి, జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధినేత. జడ శ్రావణ్ కుమార్ , చెప్పినట్లు. దళిత క్రైస్తవ సమర శంఖరాం. సభను మీరు అందరు వచ్చి, సభను విజయవంతం చేయాలని కాకినాడ జిల్లా అధ్యక్షులు తంతాటి కిరణ్ కుమార్ అన్నారు

ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటి, అద్యక్షలు, పెయ్యాల. సూర్యరావు, యాదగిరి రాజబాబు. రాజు బాలు. చిటిమూరి, చిటమూరి బాబు, బండి చిట్టిబాయి, బూర్తి విక్టర్ బత్తిన తాతాజీ, చెక్క భీమ, మచ్చా, సుబ్బారావు, పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో జనసంద్రం.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ర్యాలీ!







**శంఖవరం పెన్ పవర్ జూన్ 12:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో వైసిపి శ్రేణులు చరిత్ర సృష్టించాయి. ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి భారీ ర్యాలీ అత్యంత విజయవంతంగా జరిగింది.

చంద్రబాబు చేసిన వెన్నుపోటు రాజకీయాలు, ప్రజలకు జరిగిన మోసాలకు రెండేళ్లు అవుతున్న సందర్భంగా.. ఆ నమ్మక ద్రోహాన్ని ప్రజల ముందు ఎండగట్టడమే లక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంటు పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు ఓమ్మి రఘురాం తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు కాకినాడ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి పి.ఎస్ భరత్ నినాదాలతో ర్యాలీని నడిపించారు.

ప్రత్తిపాడు వీధులన్నీ వైసిపి జెండాలతో నిండిపోయాయి. నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు ముద్రగడ అభిమానులు వేలాదిగా తరలిరావడంతో ప్రత్తిపాడు ప్రాంతం ఒక జనసంద్రాన్ని తలపించింది. చంద్రబాబు చేసిన మోసాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు ముద్రగడ గిరిబాబు క్లుప్తంగా వివరించారు.

## చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్లు. -ప్రత్తిపాడులో వైసీపీ చేపట్టిన నిరసన ర్యాలీ విజయవంతం.






- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.
- ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి/పెన్ పవర్, జూన్ 12:** చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్లు అంటూ ప్రత్తిపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టన నిరసన ర్యాలీ విజయవంతమైంది. ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు ప్రత్తిపాడు చేరుకుని ఫైర్ స్టేషన్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. దీంతో ప్రత్తిపాడు వైసీపీ నాయకులు, కార్యకర్తలతో జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా అల్లూరు సీతారామరాజు విగ్రహం వద్ద ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక అబద్ధపు హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చంద్రబాబు చేసిన మోసపూరిత పాలనకు రెండేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు వివరించారు. తక్షణమే కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని,లేనిపక్షంలో భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు,ప్రత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు ఒమ్మి రఘురాం, తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీల్,మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, జడ్పిటిసిలు బెహరా రాజరాజేశ్వరి దొరబాబు,గొల్లు దివాణం,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్ కుమార్ రాజా, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం,ఆయా మండల పార్టీ వైసిపి అధ్యక్షులు రామిశెట్టి నాని,శిగడం వెంకటేశ్వరరావు, నరాల శ్రీను,గొల్లపల్లి సురేష్, చింతకాయల సత్యనారాయణ,గొంతిరెడ్డి సురేష్,రెడ్డి నాయుడు,శేరు కృష్ణ, పినిశెట్టి ప్రకాష్ నియోజకవర్గంలోని పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుపై గ్రామస్తుల గోడు.. క్షేత్రస్థాయిలో పరిశీలనకు దిగిన అధికారులు



**కొత్తపేట/రావులపాలెం, పెన్ పవర్, జూన్ 12:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక 1100 ద్వారా అందిన ఫిర్యాదుపై అధికారులు స్పందించి రహదారి పరిస్థితిని పరిశీలించారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన తుట్టగుంట సూర్య వెంకట సుబ్బారావు శర్మ గ్రామంలోని ప్రధాన రహదారి దుస్థితిపై 1100లో ఫిర్యాదు చేశారు.వినాయకపాలెంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి మల్లయిదొడ్డి వరకు ఉన్న రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, రోడ్డుపై పెద్ద పెద్ద రాళ్లు పైకి లేచి గుంతలతో ప్రమాదకరంగా మారిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఇదే విషయమై పెన్ పవర్ పత్రికలో వార్తగా ప్రచురుతమైన విషయాన్ని కూడా అధికారులకు గుర్తు చేశారు. ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

రోడ్డు దెబ్బతినడంతో ద్విచక్ర వాహనాలు తరచూ స్కిడ్ అయి ప్రమాదాలకు గురవుతున్నాయని, పలువురు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించడం కూడా కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు అందుకున్న పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి రహదారిని పరిశీలించారు. రహదారి ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. అవసరమైన నిధులు మంజూరైన వెంటనే రహదారి పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టే అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరిన రహదారుల మరమ్మతుల విషయంలో ప్రభుత్వం, సంబంధిత శాఖలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. పొడగట్లపల్లి రహదారి పునర్నిర్మాణం త్వరితగతిన చేపట్టి ప్రయాణికులకు సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమరావతి/రామచంద్రపురం ,పెన్ పవర్,జూన్ 12:** రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య రక్షణ, పారిశ్రామిక భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.శుక్రవారం అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెండేళ్లలో కార్మిక రంగంలో సమగ్ర సంస్కరణలు చేపట్టి నిలిచిపోయిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించామని చెప్పారు. నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 25 ఇంటిగ్రేటెడ్ లేబర్ అమినిటీస్ కాంప్లెక్సుల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.అసంఘటిత రంగానికి చెందిన 88.67 లక్షల మంది కార్మికులు ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు అయ్యారని, నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం గత రెండేళ్లలో ?1,408.58 కోట్ల సెస్ వసూలు చేసినట్లు తెలిపారు. 85 వేల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.ఇఎస్ఐ సేవలను విస్తరించి లక్షలాది కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, పారిశ్రామిక రంగంలో "జీరో యాక్సిడెంట్స్" లక్ష్యంతో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. కార్మికుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడిదారుల విశ్వాసం పెంపే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.

## ప్రత్తిపాడ నియోజకవర్గ స్థాయిలో "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఇతర అధికారులు.





- ప్రజా సమస్యలపై అందిన అర్జీలకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వేగంగా పరిష్కారం చూపలి
- పీజీఆర్ఎస్ కు 112 అర్జీలు

**కాకినాడ బ్యూరో (ప్రత్తిపాడు) జూన్, 12:** రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు "ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం కింద అందిన అర్జీలకు తక్షణమే స్పందించి వేగంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయిలో ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్.. పెద్దాపురం ఆర్డీవో పి.కృష్ణ మూర్తి, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్యక అధికారి ఏ.శ్రీనివాసరావు తదితరులతో కలిసి హాజరై, ప్రత్తిపాడు నియోజకవర్గం చుట్టుపక్కల ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను అర్జీలను స్వీకరించారు. పింఛన్లు, ఇళ్ల స్థలాల మంజూరు, సధరం సర్టిఫికెట్, భూ రికార్డులు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, పంట నష్టం, సీసీ రోడ్లు, డ్రైన్స్, మురుగు కాలువలు, పారిశుద్ధ్యం, స్మశాన వాటికల్లో షెడ్ ఏర్పాటు, విద్యుత్తు వంటి అంశాలపై మొత్తం 112 అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు సూచిస్తూ నిర్దిష్ట సమయంలోపు తగిన పరిష్కారాల అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వారం ప్రజల నుంచి అందిన అర్జీలకు వచ్చే శుక్రవారం నాటికి పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలకు అక్కడిక్కడే పరిష్కారించబడేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం జిల్లాలో "ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించునేందుకు దోహద పడుతుందన్నారు. గ్రామ ప్రజలు నేరుగా అధికారులను కలుసుకుని తమ సమస్యలు పరిష్కరించుకునే ఇదో చక్కని వేధికని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి అందిన అర్జీలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల్లో నమోదైన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులు సంతృప్తి స్థాయిని పెంచేలా తగిన పరిష్కార నివేదికలు ఇవ్వాలన్నారు. వచ్చేవారం జరిగే కార్యక్రమం నాటికి ఈ అర్జీల పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో ప్రత్తిపాడు తహసీల్దార్ సూర్య ప్రభ, ఎంపీడీవవో కుమార్ బాబు, ఇతర మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అన్ని శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వెన్నుపోటుకు రెండేళ్లు.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైసీపీ నిరసన

**హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చిర్ల జగ్గిరెడ్డి విమర్శ**






**రావులపాలెం,పెన్ పవర్,జూన్ 12:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఉదయం రావులపాలెం డిగ్రీ కళాశాల మైదానం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన నిరసన సభలో నాయకులు కూటమి ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, రైతులకు పెట్టుబడి సాయం, 50 ఏళ్లకే పెన్షన్ వంటి కీలక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ, మద్యం విధానంలో అవకతవకలు పెరిగాయని, గ్యాస్, వంటనూనె, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి సమస్యల కారణంగా నిర్మాణ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడానికే "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




# యోగాంధ్ర--2026లో జర్నలిస్టులకు యోగా శిక్షణ ప్రారంభం





**రెడ్ క్రాస్, ఆయుష్, సమాచార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల కార్యక్రమం**

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 12:** యోగాంధ్ర--2026 కార్యక్రమాల సందర్భంగా జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న యోగా శిక్షణా కార్యక్రమాలు శుక్రవారం విజయవంతంగా ప్రారంభమయ్యాయి. స్థానిక వివేకానంద పార్కు ఆవరణలోని రెడ్ క్రాస్ యోగా కేంద్రంలో ఆయుష్ శాఖ,సమాచార మరియు పౌర సంబంధాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు వారం రోజుల పాటు జర్నలిస్టులకు ప్రత్యేక యోగా శిక్షణ నిర్వహిస్తున్నారు. తొలి రోజు కార్యక్రమంలో రెడ్ క్రాస్ యోగా శిక్షకులు యోగాచార్య పవన్ యోగా విశిష్టత, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు యోగాసనాలు,ప్రాణాయామం,ధ్యాన ప్రక్రియలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు.

మొదటి రోజు కార్యక్రమంలో 15 మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని యోగా శిక్షణ పొందారు. వృత్తి పరంగా నిరంతరం శారీరక, మానసిక ఒత్తిడికి గురయ్యే జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణకు యోగా ఎంతో దోహదపడుతుందని రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు, జిల్లా ఆయుష్ అధికారి ఎం. షెహజాద్ ఆలీ, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి. తిమ్మప్ప తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు వివేకానంద పార్కులోని రెడ్ క్రాస్ యోగా కేంద్రంలో నిర్వహించే యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ప్రత్తిపాడు రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.



- ఫెర్టిలైజర్ ఫ్రేమ్‌వర్క్ యాప్' పనితీరు పరిశీలన.
- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు పీఎండీఎస్ కిట్లు పంపిణీ.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 12:** మండల కేంద్రమైన ప్రత్తిపాడు రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువులు పంపిణీకి సంబంధించి కాకినాడ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయబడిన నూతన విధానం "ఫెర్టిలైజర్ ఫ్రేమ్‌వర్క్ యాప్" పనితీరును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా స్వయంగా పరిశీలించారు. ఈ సరికొత్త విధానం ద్వారా రైతులు తమ మొబైల్ యాప్‌లోనే అవసరమైన ఎరువులను బుక్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ వెంటనే యాప్‌లో ఒక క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రైతు ఆ క్యూఆర్ కోడ్‌ను తీసుకుని తాను ఎంపిక చేసుకున్న సొసైటీ, రైతు సేవా కేంద్రం లేదా డీలర్ వద్దకు వెళ్తే, అక్కడ ఉండే డీబీటీ, ఈ-పోస్ మిషన్‌లో ఆ కోడ్‌ను స్కాన్ చేసి ఎరువులు పంపిణీ చేస్తారన్నారు. ఈ మొత్తం డిజిటల్ ప్రక్రియను కలెక్టర్ గారు నిశితంగా పరిశీలించి, అధికారులను వివరించారు. అనంతరం మండల వ్యవసాయ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్)ను సమీక్షించి, స్థానిక రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేయబోయే వంగడాల (విత్తనాల) వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, రైతులకు యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియ వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా రైతులకు పీఎండీఎస్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పెద్దాపురం ఆర్‌డీఓ పి.కృష్ణమూర్తి, ప్రత్తిపాడు తహసీల్దార్ సూర్యప్రభ, డిప్యూటీ డైరెక్టర్ ఏలీయాజరు, జగ్గంపేట ఏడీఏ శ్రీనివాసు ఎంఏఓ జోకా అమృత పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 12:** గండేపల్లి మండలం బొర్రంపాలెం 16 నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై శివ నాగబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. రాత్రి 11:30గంటల సమయంలో రాజమండ్రి నుండి వైజాగ్ వెళుతున్న అడపా విగ్నేష్ వయస్సు25 సంవత్సరాలు రఘుదేవపురం గ్రామం సీతానగరం మండలం అను అతను బొర్రంపాలెం సెంటర్ వద్ద దుర్గమ్మ గుడి ఎదురుగా తన యొక్క మోటార్ సైకిల్ ను అతి వేగంగా నడిపి తనకు ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని గుద్దుకొని తలకు నుదుటిపై బలమైన రక్తపు గాయమై చనిపోయినాడు ఈ ప్రమాదంపై గండేపల్లి ఎస్సై యు .వి. శివ నాగ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే పంతం నానాజీ పిలుపు




**కాకినాడ రూరల్ పెన్ పవర్, జూన్ 12:** రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురంలోని ప్రజ్ఞా ఫంక్షన్ హాల్లో, తిమ్మాపురం జనసేన గౌరవ అధ్యక్షుడు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికీ వెళ్లాలని సూచించారు. గతంలో 2002లో నిర్వహించిన సర్వే అనంతరం 24 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ ప్రత్యేక సర్వేలో అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి పూర్తి స్థాయి జాబితా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా నిర్వహణలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని, వారు సమర్థవంతంగా పనిచేస్తేనే పార్టీ నాయకత్వానికి బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం బూత్ లెవెల్ ఏజెంట్ల బాధ్యత అని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జనసేన నాయకుడు బత్తుల దొరబాబు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనంతలక్ష్మి, యువ నాయకుడు పంతం సందీప్, రాష్ట్ర ఖాదీ పరిశ్రమ డైరెక్టర్ సిరంగి శ్రీనివాస్, బూత్ లెవెల్ ఏజెంట్లు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# శంఖవరం మండలంలో రవాణా శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్

- 5 వాహనాలు సీజ్, 4 వాహనాలకు జరిమానా




**శంఖవరం పెన్ పవర్ జూన్ 12:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో శంఖవరం మండలంలోని కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో రవాణాశాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, 5 వాహనాలు సీజ్ చేసి, 4 వాహనాలకు జరిమానా విధించారు. రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సోనిప్రియ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ తొలుత కత్తిపూడిలో వాహనాల తనికీ చేపట్టి 2 లారీలు, 2 ట్రాక్టర్లు, 2 చిన్న గూడ్సు వాహనాలపైన కేసులు నమోదు
చేసారు. అనంతరం శంఖవరంలో వాహనాలు తనికీ చేయగా 12 చక్రాలు కలిగిన 2 టిప్పర్లు, 10 చక్రాలు గల 1 టిప్పర్ పై కేసు నమోదు చేసారు. వీటిలో 5 వాహనాలు సీజ్ చేయగా, మిగిలిన 4 వాహనాలపై
సుమారు 2లక్షల మేర అపరాధ రుసుం విధించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ తనికీల్లో రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

**మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ జూన్ 12:** విశాఖ ఉక్కు కర్మాగారం అంశంపై వైసీపీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనలు తెచ్చినప్పుడు వాటిని అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపలేదని ఆరోపించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి జగన్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రూ.12 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2,600 కోట్లు అందించిందని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో కర్మాగారం రూ.486 కోట్ల నష్టాల్లో ఉండగా, ప్రస్తుతం రూ.54 కోట్ల లాభాల్లోకి వచ్చిందని తెలిపారు. ఇటీవల ఉక్కు కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం దురదృష్టకరమని పేర్కొన్న ఆయన, ఈ ఘటనపై కూడా వైసీపీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. బాధిత కుటుంబాలను జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారని గుర్తుచేశారు. అలాగే 90 రోజుల్లో బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం




విడుదల చేసిన పలు నిధుల వినియోగంపై కూడా సీతంశెట్టి ప్రశ్నలు సంధించారు. గ్రామ పంచాయతీలకు కేటాయించిన 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్టీ సబ్‌ప్లాన్, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, జల్ జీవన్ మిషన్ నిధులను పూర్తిస్థాయిలో లక్ష్యాలకు అనుగుణంగా ఖర్చు చేయలేదని ఆరోపించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, వైసీపీ విమర్శలకు ప్రజలు విశ్వసనీయత ఇవ్వబోరని సీతంశెట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

## లక్కొండ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ



**గంగవరం, జూన్ 12 (పెన్ పవర్):** గంగవరం ప్రాజెక్టు పరిధిలోని గంగవరం సెక్టార్ లక్కొండ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులు, గర్భిణీలు, తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తమ గర్భంలోని శిశువుతో మాట్లాడాలని, తల్లి స్వరాన్ని గుర్తించే సామర్థ్యం గర్భస్థ శిశువుకు ఉంటుందని తెలిపారు. పిల్లల ఎదుగుదలలో తొలి ఆరు సంవత్సరాలు అత్యంత కీలకమైనవని పేర్కొంటూ, పుట్టినప్పుడు శిశువు మెదడు అభివృద్ధి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ రెండేళ్ల వయస్సు నాటికి అది 75 శాతం వరకు, ఆరేళ్ల వయస్సు నాటికి 90 శాతం వరకు అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ దశలో పిల్లలకు తగిన పోషకాహారం, ప్రేమాభిమానాలు, విద్యా వాతావరణం కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరు సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకుని ప్రాథమిక విద్య కోసం ఎంపీపీ పాఠశాలల్లో చేరేందుకు సిద్ధమవుతున్న చిన్నారులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో నేర్చుకున్న పాటలు, పద్యాలు, విద్యా నైపుణ్యాలను చిన్నారులు తల్లిదండ్రులు, గ్రామస్తుల సమక్షంలో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల సేవలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారుల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకను పండుగ వాతావరణంలో నిర్వహించగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె. కుమారి, ఎంకేఎస్ ఎం. పాపయమ్మ, అంగన్వాడీ సిబ్బంది పి. రమణమ్మ, పి. లక్ష్మీదేవి, ఎం. పార్వతి, పి. వీరమణి, ఎస్. రాణి, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం



**ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్ ,జూన్ 12** : ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డలోని ఆమె క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి సమస్యలపై ప్రజలు చేసిన వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే, వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కొన్ని సమస్యలు తక్షణ పరిష్కారానికి సంబంధించినవిగా ఉండగా, మరికొన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన కిలాడి నూకరాజుకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి సొసైటీ అధ్యక్షుడు ముప్పన కేశవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు వానపల్లి చిట్టిబాబు, గొర్లి సీతాంబరం, తేజ, బన్ను, ఊట చిన్నబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకుల యాదగిరీశ్వరరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవో నెం.3పై ప్రభుత్వం మౌనం వీడాలి

**ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు**



**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 12** : గిరిజన ప్రాంతాల్లో వంద శాతం గిరిజన రిజర్వేషన్ల పునరుద్ధరణకు సంబంధించిన జీవో నెం.3 అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజవొమ్మంగిలో మేలిన రమేష్ అధ్యక్షతన నిర్వహించిన గిరిజన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రచురించిన ప్రకటనల్లో ఉద్యోగాల కల్పన, ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేస్తున్నప్పటికీ, గిరిజన యువత భవిష్యత్తుకు కీలకమైన జీవో నెం.3 పునరుద్ధరణపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు, పోలీసు నియామకాలు చేపడుతున్నప్పటికీ జీవో నెం.3 అమలు లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన గిరిజన అభ్యర్థులు నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. గిరిజనుల ఉద్యోగ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికీ, ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం తీసుకున్న ప్రత్యేక చర్యలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య సేవలు, ఉపాధి అవకాశాల కల్పనలో ఇంకా అనేక సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జీవో నెం.3 కేవలం పరిపాలనా ఉత్తర్వు మాత్రమే కాదని, ఏజెన్సీ ప్రాంత గిరిజనుల హక్కుల రక్షణకు సంబంధించిన కీలక అంశమని లోతా రామారావు అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ విషయంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, అవసరమైతే ప్రత్యేక చట్టం ద్వారా గిరిజనుల ఉద్యోగ హక్కులను కాపాడాలని కోరారు. జీవో నెం.3పై స్పష్టత వచ్చే వరకు గిరిజన యువత, మేధావులు, ప్రజాసంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైతే ఏజెన్సీ బంద్‌తో పాటు మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మేలిన రమేష్, మనుగుల రాజు, మండల నాయకులు మేలిన మురళి, లోతా శ్రీను, పోలిశెట్టి లోవరాజు, ఎం. వినోద్, ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన నీరు..ఇదీ అధికారుల తీరు



**ఏలూరు జూన్ 12 పెన్‌పవర్ :** పెదపాడు మండలం కొత్తూరు పంచాయితీ పరిధిలో పలు వీధులలోకి ప్రవేశించే సిసి రోడ్ల నుండి ప్రధాన రహదారి వెంబడి డ్రెయినేజి కాలువలు లేక వర్షవస్తే పలు వీధులలో ప్రజలు అవస్థలకు గురువుతున్నారు. అయిదేళ్లపాడు గత ప్రభుత్వం కాలువల నిర్మాణానికి విస్మరించిరది. వీధులలో డ్రైనేజీ సౌకర్యం లేక, మరో వైపునకు నీరు ప్రవహించే మార్గం లేక ఎక్కడికక్కడ రోజుల తరబడి నిలిచిపోతున్నాయి. కొత్తూరు వినాయక వీధి ప్రవేశ మార్గం వద్ద,పలు వీధులలోని నివాసితులు ఇళ్లనుండి బయటకు వెళ్ల డానికి గోడ అంచులను పట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోందని పలు వీధులలో నివాసితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నిలిచిపోతున్న వర్షపునీటికి దారిమళ్లే విధంగా ప్రధాన రహదారి వెంబడి డ్రైన్ నిర్మించాలని, గ్రామ పంచాయితీ,మండల పరిషత్ అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై దాడి నలుగురు వ్యక్తులపై 50వేలు భారీ జరిమానా



**సీతానగరం, పెన్ పవర్, 12:జూన్ :** నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు వివరాలు ఇలా తూర్పుగోదావరి జిల్లా మద్యం నిషేధ మరియు అబ్కారి డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఏనుగుల చైతన్య మురళి యొక్క ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ యం. వినయ్ బాబు మరియు జిల్లా మద్యం నిషేధం మరియు అబ్కారి అధికారి శ్రీలత సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని కోరుకొండ నిడదవోలు దేవరపల్లి ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ రాజమహేంద్రవరం దక్షిణ స్టేషన్ కొవ్వూరు రంగంపేట సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బందితో కోరుకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీతానగరం మండలంలోని శుక్రవారం నాడు ఆకస్మిక దాడుల నిర్వహించారు. ఈ దాడుల్లో బొబ్బిలంక ములకల్లంక కాటవరం ఇనగంటి వారి పేట రఘుదేవపురం సీతానగరం అచ్చుయ్యపాలెం చీపురుపల్లి గ్రామాల్లో గోదావరి లంకల నాటు సారా స్థావరాలపై సంయుక్తంగా గాడు నిర్వహించి నాటు సారా అమ్మే ఇళ్లపై సోదాలు చేసి నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 25 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని 12 మంది ముద్దాయిలను తాసిల్దార్ ఎదుట హాజరుపరచగా అందులో నలుగురికి బైండ్ విధించారని కొరుకోండ సిఐ. శీను వాస్ బాలాజీ తెలిపారు. సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ నాటు సారా అమ్మిన రవాణా చేసిన తయారీదారులపై ఎప్పటికప్పుడు నిఘాఉంటుందని నాటు సారా అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం...





**అడ్డతీగల, పెన్ పవర్,జూన్ 12**: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. మహేష్ రెడ్డి మాట్లాడుతూ,ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు, ప్రసవ సమయాల్లో, మరియు ప్రమాదాలకు గురైన రోగులకు అత్యవసర చికిత్స నిమిత్తం రక్తం సకాలంలో అందడం ప్రాణాధారమని పేర్కొన్నారు. ఈ బ్లడ్ బ్యాంక్ సేవలు ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటాయని, రక్తదానం చేసేవారు అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు రక్తదానం చేయవచ్చని ఆయన తెలిపారు. యువత, సామాజిక శ్రేయోభిలాషులు తమ పుట్టినరోజులు లేదా ఇతర శుభకార్యాల సందర్భాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒక 300 ఎం ఎల్ రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలు కావాలని డాక్టర్ మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

?కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల్లో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి, అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, నిరంతరం ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

?ఈ శిబిరంలో స్థానిక యువకులు, స్వచ్ఛంద సేవకులు, మరియు ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.

?సేకరించిన రక్త నిల్వలను సురక్షితంగా రంపచోడవరం బ్లడ్ బ్యాంక్‌కు తరలించారు.

?రక్తదాతలందరికీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనూష, డాక్టర్ రేష్మ సుల్తానా, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కె. శేఖర్, ఎస్. పండు, కె. అరుణ, ల్యాబ్ టెక్నీషియన్లు, హాస్పిటల్ స్టాఫ్ నీలిమ, ఊహ, మరియు నర్సింగ్ సిబ్బంది,డి. సత్తిబాబు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ద

## సీతానగరం ఎస్సై గా ఎల్ . శ్రీను బాధ్యతలు



**సీతానగరం, పెన్ పవర్, :12జూన్** :సీతానగరం ఎస్సైగా ఎల్. శ్రీను శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన అనపర్తి నుంచి బదిలీపై వచ్చారు ఇప్పటివరకు సీతానగరం ఎస్సైగా పనిచేసిన బి.వినాయ్ ప్రతాప్ అనపర్తి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీను మాట్లాడుతూ మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి పెడతామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ఏమైనా సమస్యలు ఉంటే నిర్భయంగా పోలీస్ స్టేషన్ ను సందర్శించాలని ఆయన కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com